




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం । 26 । మార్చి । 2023 । పేజీలు : 10


### అవార్డులు ప్రభుత్వ

# పని తీరుకు నిదర్శనం

**పల్లెల్లో అభివృద్ధి పరుగులు**

**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఉత్తమ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు సన్మానం**

**ఖమ్మం, మార్చి 25(మనం బ్యూరో)** : జాతీయ పంచాయతీ అవార్డులు 20 లో రాష్ట్రానికి 19 అవార్డులు దక్కడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులు పొందిన గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు జరిగిన అభినందన, సత్కార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత 9 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెంది, రూపురేఖలు మారినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే దానికి మ్యాచింగ్ గ్రాంట్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి కప్పుడు విడుదల చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఎస్డీఎఫ్ క్రింద ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షల చొప్పున 58.90 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మేజర్ గ్రామ పంచాయతీలకు రూ. 10 కోట్ల చొప్పున నిధులు మంజూరు అయినట్లు ఆయన అన్నారు. మంజూరు నిధులతో గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం కింద ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్యాంకర్, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికల నిర్మాణాలు చేసుకున్నట్లు ఆయన అన్నారు. పల్లె ప్రగతి అమలులో జిల్లా టాప్ 3లో ఉన్నట్లు, గ్రామాలు బాగున్నాయని, అందుకే వ్యాధులు 2లో...

### సిపిఆర్ నిర్వహణతో

# మరణాలు తగ్గుదల


**అకస్మికంగా గుండెపోటు వచ్చిన వారిని రక్షించవచ్చు**

**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించిన మంత్రి**



వివరాలు 2లో..



### ట్యాంక్ బండ్, సమీకృత మార్కెట్ ప్రారంభం

ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్... 10లో...



### భద్రాచలాన్ని

# అభివృద్ధికి దూరం చేశారు..

**8 ఏండ్లలో ఒక్క గిరిజనుడికీ పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వలేదు**

**రూ.100 కోట్లు కాదు కదా రూ.100 శ్రీరాముడి హుండీలో వేయలేదు**

**టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, సభ్యులను ఎందుకు భర్తరఫ్ చేయలేదు**

**నిధులు,నీళ్ల ,నియమకాలన్నీ కల్వకుంట్ల కుటుంబానికే...**

**3వ సారి కుర్చీ ఎక్కేందుకే ప్రజలపై కేసీఆర్ కపట ప్రేమ**

**ఆత్మీయ సమావేశంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

3లో

### ఎర్రుపాలెం – చెరువుమాధవరం మధ్య

# మూడో రైల్వే లైన్ ప్రారంభం

**– విద్యుదీకరణతో పాటు పూర్తి చేసిన దక్షిణ మధ్య రైల్వే**

**ప్రయాణీకుల, – సరుకు రవాణా ప్యాసింజర్ రైళ్లకు తగ్గనున్న రద్దీ**



వివరాలు 2లో..

# సిపిఆర్ నిర్వహణతో మరణాలు తగ్గుదల

## ఆకస్మికంగా గుండెపోటు వచ్చిన వారిని రక్షించవచ్చు

## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

## సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించిన మంత్రి



**ఖమ్మం, మార్చి 25(మనం బ్యూరో):** ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్న వారిని సిపిఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని ఆ దిశగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొని, స్వయంగా సీపీఆర్ ప్రక్రియ ఎలా చేపట్టాలో చూపి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జీవనశైలి, ఆహారపు అలవాట్లు మారడంతో ప్రపంచవ్యాప్తంగా సడన్ కార్డియాక్ అరెస్టులు, ఆకస్మిక గుండెపోటులు పెరిగాయని అన్నారు. గుండెపోటుకు గురైన వారికి వెంటనే కారియో పల్మనరీ రీససిటేషన్ (సిపిఆర్) చేయగలిగితే ప్రాణాపాయం తప్పే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కరోనా తరువాత చిన్న వయసు వారికి కూడా గుండెపోటు వస్తున్నాయన్నారు. గుండెపోటు వచ్చిన వారికి వైద్యుని కోసం వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రాణానికి మించి ఏదీ లేదని, మన చుట్టుప్రక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని అన్నారు. ఈ దిశగా శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు. ఆకస్మికంగా కుప్పకూలిన వ్యక్తిని పలకరించి, నాడి, ఊపిరి తీసుకుంటున్నారో పరిశీలించాలని, సీపీఆర్ ఎవరికి చేయాలో మంత్రి అవగాహన కల్పించారు. సిపిఆర్ నిర్వహించే ముందు ఆ వ్యక్తి నిజంగా గుండెపోటుకు గురయ్యారా లేదా అని గుర్తించాలని సూచించారు. ఇటీవల హైదరాబాద్ లో ట్రాఫిక్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహించడం ద్వారా ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారని, ఆ స్ఫూర్తితో ఫ్రంట్ లైనర్స్ కు శిక్షణ ఇవ్వడం ద్వారా కొందరి ప్రాణాలైనా కాపాడవచ్చనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. కార్యక్రమంలో సీపీఆర్ దశలపై కమీషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖచే రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, జిల్లా అధికారులు, వైద్యాధికారులు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు..

# ఎర్రుపాలెం – చెరువుమాధవరం మధ్య మూడో రైల్వే లైన్ ప్రారంభం


## విద్యుదీకరణతో పాటు పూర్తి చేసిన దక్షిణ మధ్య రైల్వే

## ప్రయాణీకుల, సరుకు రవాణా ప్యాసింజర్ రైళ్లకు తగ్గనున్న రద్దీ






**ఖమ్మం, మార్చి 25(మనం బ్యూరో) :** ఎర్రుపాలెం – చెరువుమాధవరం రైల్వే స్టేషన్ల మధ్య 16.6 కిలోమీటర్ల పొడవునా విద్యుద్దీకరణతో పాటు మూడవ లైన్‌ను పూర్తి చేసి దక్షిణ మధ్య రైల్వే శాఖప్రారంభించింది. ఈ విభాగం గ్రాండ్ ట్రంక్ రూట్లోని ముఖ్యమైన మూడవ లైన్ ప్రాజెక్ట్ విజయవాడ – కాజీపేట ట్రిప్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్ట్ లో భాగంగా పూర్తి చేయబడింది . విజయవాడ – కాజీపేట మధ్య విభాగం దేశంలోని దక్షిణ ప్రాంతంతో ఉత్తర భాగాలను కలిపే గ్రాండ్ ట్రంక్ మార్గం వెంట ఉన్న అత్యంత కీలకమైన రైలు మార్గం. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో విజయవాడ – కాజీపేట విభాగం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో విస్తరించి వుంది . ఇది అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఒకటి. అన్ని దిశల నుండి దేశంలోని తూర్పు భాగాలు దక్షిణ ప్రాంతాల వైపు నిరంతరం ప్రయాణీకుల, సరుకు రవాణాకు సాక్షిగా నిలుస్తుంది. ఈ కీలక, అధిక రద్దీ విభాగంలో రద్దీని తగ్గించడానికి, విజయవాడ – కాజీపేట ట్రిప్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్ట్ 219 కి.మీ (ఆంధ్రప్రదేశ్ – 35 కి.మీ. తెలంగాణ – 184 కి.మీ) దూరం మేర పనులు చేపట్టేందుకు రూ. 1,952 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయబడింది. విజయవాడ న్యూ వెస్ట్ క్యాబిన్ – చెరువుమాధవరం క్యాబిన్ మధ్య 16.7 కిలోమీటర్ల దూరం విద్యుదీకరణతో పాటు సెక్షన్ సెప్టెంబర్, 2022లో పూర్తి చేసి ప్రారంభించింది. ఇప్పుడు ఎర్రుపాలెం– చెరువుమాధవరం మధ్య 16.6 కిలోమీటర్ల మేర మూడో లైను విద్యుదీకరణతో పాటు ప్రారంభమైంది. ఈ 16.6 కి.మీల విస్తీర్ణంలో 5.5 కి.మీలు తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి, మిగిలింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో ఉన్నాయి. వీటి మధ్య విస్తరించి వున్నా మార్గంలో మూడో లైన్‌ను ప్రారంభించడం వల్ల సరుకు రవాణా, ప్యాసింజర్ రైళ్లకు రద్దీ తగ్గుతుంది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ చెరువు మాధవరం – ఎర్రుపాలెం మధ్య ట్రిపుల్ లైన్ పనులను విద్యుద్దీకరణతో పాటు విజయవంతంగా ప్రారంభించినందుకు విజయవాడ డివిజన్, నిర్మాణ సంస్థ మొత్తం సిబ్బందిని అభినందించారు. కాజీపేట– విజయవాడ ట్రిప్లింగ్ ప్రాజెక్టును పూర్తి చేయడం ఈ మార్గంలో రద్దీ తగ్గడంతో పాటు అధిక సంఖ్యలో రైళ్లను సమర్థవంతంగా నిర్వహించడం సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాల పనుల పురోగతి వేగంగా, సంతృప్తికరమైన స్థాయికి చేరుకుందని పేర్కొన్నారు.




# అవార్డులు ప్రభుత్వ

(మొదటి పేజీ తరువాయి)

తగ్గుముఖం పెట్టినట్లు మంత్రి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో దేశంలోనే మన రాష్ట్రం, మన జిల్లాకే అవార్డులు వచ్చాయన్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో మన జిల్లా నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. అవార్డులు రాని వారు, వచ్చిన వారి నుండి స్ఫూర్తి పొంది ఇంకా మెరుగ్గా పనిచేయాలని ఆయన అన్నారు. జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, గతంతో పోలిస్తే ఇప్పుడు గ్రామాలు చాలా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సిబ్బందికి వేతనాలకు కష్టంగా ఉండేదని, ఇప్పుడు ప్రతి గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్, ట్యాంకర్, అన్ని మౌళిక సదుపాయాలతో పరిపుష్టంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ పల్లెలు గర్వించే విధంగా అభివృద్ధి చెందాయని, అవార్డులు రానివారు స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని, ఇంకా బాగా పనిచేయాలని అన్నారు. కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు చేసిన అత్యుత్తమ పనిని గుర్తించడానికి, పనిని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వంలోని పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతి సంవత్సరం అందజేస్తున్నట్లు తెలిపారు. పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గల గ్రామం, ఆరోగ్యకరమైన గ్రామం, పిల్లల స్నేహపూర్వక గ్రామం, నీరు సరిపడా గల గ్రామం, స్వచ్ఛమైన పచ్చని గ్రామం, స్వయం సమృద్ధిగా మౌళిక సదుపాయాలు గల గ్రామం, సామాజికంగా సురక్షితమైన న్యాయమైన గ్రామం, సుపరిపాలన తో కూడిన గ్రామం, మహిళా స్నేహపూర్వక గ్రామం తదితర తొమ్మిది విభాగాల్లో మెరుగ్గా ఉన్న గ్రామాలను ఎంపిక చేసి, అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, తెలంగాణ గ్రామాలు భారత దేశానికి రోల్ మోడళ్లుగా ఉండడం గర్వించదగ్గ విషయమని అన్నారు. సర్పంచులు గ్రామాభివృద్ధికి చాలా కృషి చేయాలన్నారు. గతం కంటే గ్రామాల్లో చైతన్యం పెరిగిందని, పల్లె ప్రగతితో చాలా మార్పు వచ్చిందని ఆయన అన్నారు. అవార్డు రానివారు, వచ్చిన వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తు లో మెరుగ్గా రాణించాలని అన్నారు. 9 విభాగాల్లో జిల్లాకు చెందిన గ్రామ పంచాయతీలు నెంబర్ 1 స్థానంలో నిలవాలన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, గతంలో సర్పంచులు ప్రజలతో ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు సర్పంచులు పొగడబడుతున్నారని అన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠదామాలు తదితర అన్ని సదుపాయాల కల్పన జరిగిందని అన్నారు. ప్రజల సహకారం తో గ్రామాలు ప్లాస్టిక్ ఫ్రీ గ్రామాలుగా రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీతలను అభినందించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా అధికారులు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌బిఐటిలో 'పాములపర్తి'చే ఆయుర్వేద వైద్య శిబిరం

**ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 25(మనం న్యూస్) :** ఎస్.బి. ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా. పాములపర్తి రామారావు అతిథి గా హాజరై విద్యార్థులకు ఆయుర్వేద వైద్యం పై అవగాహన కల్పించారు. అధ్యాపకులకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలు వ్యాదుల పై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆహారం తీసుకొనే విషయం లో ఇప్పటి నుండే క్రమ శిక్షణ తో ఉండాలన్నారు. సాత్విక ఆహారం తీసుకుంటూ కూరగాయలు, పండ్లు వుండేలా చూసుకోవాలన్నారు. అడిషనల్ కలెక్టర్ జె.మధుసూదన్ మాట్లాడుతూ శరీరానికి పనికివచ్చే ప్రొటీన్లు, విటమిన్లు వున్న ఆహారాన్ని తీసుకొనేలా ప్రణాళిక ను రూపొందించుకొని జీవితం సాగించాలని సూచించారు. చెడు అలవాట్లకు , జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని వివరించారు. తద్వారా ఎటువంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్య కరమైన జీవితాన్ని కొనసాగించ వచ్చని వెల్లడించారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బోధనతో పాటు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం లో తమ కళాశాల అగ్ర భాగాన ఉంటుందన్నారు. దీనికి అధ్యాపకుల సహాయ సహకారాలు, తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు. భవిష్యత్ లో ను ఇదే సహాయ సహకారాలు,ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. అనంతరం అతిదులను కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శైలజా, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రీ, ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాస రావు, అకడమిక్ డైరెక్టర్లు ఎ వివి శివ ప్రసాద్,జి. ప్రవీణ్ కుమార్, డా.జి.సుభాష్ చందర్, జె. రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలాన్ని అభివృద్ధికి దూరం చేశారు..

## భద్రాచలం ఆత్మీయ సమావేశంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**భద్రాచలం ,మార్చి 25( మనం న్యూస్):** భద్రాచలం పట్టణాన్ని అభివృద్ధికి ఆమడదూరంగా ప్రభుత్వం ఉంచిందని, గడిచిన ఎనిమిదేళ్లలో ఒక్క గిరిజనుడికీ పోడు భూమి హక్కు పత్రం ఇవ్వలేదని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. భద్రాచలం పట్టణంలో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. నిధులు, నియామకాలు, నీళ్లు అనే నినాదం తో తెలంగాణ కోసం ఎందరో బలిదానాలు చేస్తే వచ్చిన తెలంగాణలో అవన్నీ కల్వకుంట్ల కుటుంబానికే దక్కాయన్నారు. శ్రీరాముడు నడయాడిన దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం అభివృద్ధి పై కేసీఆర్ దృష్టి సారించలేదని, ఈ నియోజకవర్గాన్ని పూర్తిగా అభివృద్ధికి దూరం చేశారని ఆరోపించారు. ఒకప్పుడు రాష్ట్రంలో భద్రాచలం నియోజకవర్గం అంటే పేరు ప్రఖ్యాతలు ఉండేవని, నేడు భద్రాచలం పేరే కనుమరుగయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి వంద కోట్లు మంజూరు చేస్తున్నట్లు గత 8 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని, నేటికీ శ్రీరాములవారి హుండీలో 100 రూపాయలు కూడా వేయలేదని ఘాటుగా విమర్శించారు. ఏజెన్సీలో పోడు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇచ్చిన వైఎస్‌కే దక్కిందన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క గిరిజనుడికీ కేసీఆర్ హక్కు పత్రం ఇవ్వలేదన్నారు. ఎన్నికల సమయంలో హామీలు మాత్రం ఇస్తుంటారని ఎద్దేవా చేశారు. 3వ సారీ కుర్చీ ఎక్కిందుకే ప్రజలపై కేసీఆర్ ప్రేమ చూపిస్తున్నారని, పోడుభూములకు హక్కు పత్రాలు అంటు హడావిడి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉప ఎన్నికలు, సాధారణ ఎన్నికలు వచ్చినప్పుడే హామీలు గుప్పిస్తుంటారని అన్నారు.

**టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, సభ్యులను ఎందుకు భర్తరఫ్ చేయలేదు....**

టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీలో చైర్మన్‌ను, సభ్యులను ఎందుకు బర్తరఫ్ చేయలేదని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ప్రశ్నించారు. లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడిన మంత్రులను, మంత్రుల పిఏ ల పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సిట్ దర్యాప్తు వలన ఎలాంటి ఉపయోగం లేదని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ లేదా హైకోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కక్షతోనే తన అనుచరులకు రక్షణను తొలగించారని, వారికి ఏదైనా జరగరానిది జరిగితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి వాజేడు, వెంకటాపురం, భద్రాచలం ,దుమ్ముగూడెం మండలాల నుంచి సుమారు 10 వేలమంది సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పిడపర్తి రవి, భద్రాది కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కనకయ్య, తెల్లం వెంకట్రావు , తుళ్లూరి బ్రహ్మయ్య, విజయబాయి, భద్రాచలం పట్టణ చెందిన ప్రముఖ సంఘ సేవకులు పాకాల దుర్గాప్రసాద్, రత్నం రమాకాంత్, రజినీకాంత్ ,వివిధ మండలాల జడ్పీటీసీలు ,ఎంపీపీలు, ఎంపీటీసీలు ,సర్పంచులు తదితరులు హాజరయ్యారు.

# అనర్హత వేటు ఎత్తివేయాలి

### – ప్రశ్నించే గొంతును నొక్కుతున్న మోడీ
### – కేంద్ర ప్రభుత్వ చర్యను ప్రజా సమ్యవాదులంతా ఖండించాలి : ఎడవల్లి కృష్ణ



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 25 (మనం న్యూస్) :** కొత్తగూడెం లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై అనర్హత వేటు దుర్మార్గమైన చర్యను నిరసిస్తూ మోడీ నియంతృత్వ పాలనకు ఈ ఘటన నిదర్శనం అని, రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని,మోడీ భావ ప్రకటన హక్కును కాలరాస్తున్నడని,రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ను చూసి మోడీ కి భయం పట్టుకుందని,అందుకే ఇంతటి నీచమైన చర్యకు పాల్పడ్డారని ,గతంలో ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి సోనియాగాంధీ ,రాహుల్ గాంధీ కుటుంబల మీద చేసిన వాక్యాలు మోడీ కి గుర్తుకు రాలేదా అని, ఇలా అనర్హత వేటు వేసుకుంటూ పోతే ముందుగా బీజేపీ వారిపైన వేయాల్సి వస్తుందన్నారు.భారత్ జోడో ద్వారా ప్రజల్లో రాహుల్ గాంధీకి వస్తున్న ప్రజాదారణ చూసి,యాత్ర లో ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను పార్లమెంట్లో రాహుల్ గాంధీ మోడీని ఎండకడతారని భావించి ఇటువంటి హేయమైన చర్య పాల్పడ్డారని ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీ మోడీ అదాని చీకటి ఒప్పందం పై మాట్లాడి పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేయడం మోడీకి కంటిమీద కునుకు లేకుండా చేశాయని, రాజకీయ ప్రసంగాలపై కేసులు పెట్టి అనర్హత వేటు వేయడం సరియైనది కాదని అన్నారు.దేశంలో అనేకమంది ప్రజాప్రతినిధులు అసభ్యపదజాలంతో మాట్లాడుతున్నారని, వారందరి పై అనర్హత వేటు వేసే దమ్ము బీజేపీ ప్రభుత్వానికి మోడీ కి ఉందా అని ప్రశ్నించారు.ఈ విషయం పై న్యాయపరంగా పోరాటం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు.కార్యకర్తలు అభిమానులు దేశం మొత్తం కూడా ఒక్కటై పోరాడాలి కేవలం రాజకీయ కక్ష సాధింపు ప్రసంగాలు చేస్తే అనర్హులు గా చేస్తారా.మోడీ కి బి.జే.పి ప్రభుత్వానికి భయపడేది లేదు దేశ ప్రజల అండదండలు మా నాయకుడు రాహుల్ గాంధీ కి మెండుగా ఉన్నాయి తక్షణం అనర్హత వేటు ఎత్తివేయాలి ఇట్టి విషయంలో మా రాహుల్ గాంధీ ఉరుకున్న దేశ ప్రజలు సహించరు అని హెచ్చరించారు ఏడవల్లి .ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్,లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి రాజా, ఐఎన్‌టీయూసీ నాయకులు జిలిల్,లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు సైమన్,కాంగ్రెస్ నాయకులు కలిపాక సత్యనారాయణ, రాముర్తీ ,ఫైజుద్దిన్, కొత్తగూడెం పట్టణ ఎస్టీ సెల్ నాయకులు భూక్యా శ్రీనివాస్, చుంచుపల్లి యూత్ నాయకులు శనగ లక్ష్మణ్,చుంచుపల్లి మండల మైనార్టీ నాయకులు పక్రొద్దిన్, బట్టు గణేష్,మొద్దు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ సూపర్ వైజర్ సునీత ఆధ్వర్యంలో 'పోషణ పక్వాడ'



**ఖమ్మం, మార్చి 25(మనం న్యూస్) :** నగరంలోని రమణ గుట్ట, రాపర్తి నగర్, ఎన్ఎస్పి క్యాంపు 2 అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఏర్పాటుచేసిన పోషణ్ పక్వాడ భాగంగా కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. ద్వారకా నగర్ సెక్టర్ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ.. చిరుధాన్యాలు రాగులు సజ్జలు జొన్నలు కొర్రలు శరీర అభివృద్ధికి అవసరమైన పోషకాలని అన్నారు. నేటి రోజుల్లో రక్తహీనత బారిన పడే కిషోర్ బాలికలు యుక్త వయసు సంఖ్య మరింత పెరుగుతోందని దానికి సరైన పోషకాలు అందకపోవడమే కారణమని తెలిపారు. ప్రతీఒక్కరూ సరైన పోషకాలు అందితేనే ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వుంటాయన్నారు. అనంతరం జొన్న రాగి సజ్జ లడ్డూలు అందజేశారు. శరీరంలో పోషక సమతుల్యతతో రోగనిరోధక శక్తి, ఆరోగ్యకరంగ ఉంటారని తెలిపారు. ఈ నెల 20 నుంచి ఏప్రిల్3వ తేదీ వరకు పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పి స్వరాజ్యం నాగమణి జ్యోతి, విజయలక్ష్మి ఆయాలు సావిత్రి రాజ్యం వనమ్మ ఉమా మదర్స్ గర్భిణీలు పాలింతలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# రాహుల్ గాంధీ పై అనర్హత వేటుకు నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దహనం

### – మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్



**మణుగూరు, మార్చి 25 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆదేశాల మేరకు నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ ఇది పూర్తిగా బిజెపి పిరికిపంద చర్య అని ఏఐసీసీ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం పై తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు అంబేద్కర్ సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ తగలబెట్టరు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర ద్వారా ప్రతి పేద, మధ్యతరగతి,సామాన్యుడి కష్టనష్టాలను తెలుసుకొని మరో యాత్రకు సిద్ధమవుతున్న తరుణంలో బిజెపి ప్రభుత్వం అక్కస్సుతో కావాలని ఇలాంటి దారుణాలకు తెరలేపుతుందని ఎన్నికల్లో నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి దేశంలోని ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని గద్దెనెక్కిన మీరు ఇప్పటివరకు ఎంత మెరకు నల్లదనాన్ని విదేశాల నుంచి తిరిగి తెచ్చారు, ఎంతమంది నిరుపేదల ఎకౌంట్లో జమ చేశారు అని పార్లమెంట్లో ప్రశ్నిస్తూ మిమ్మల్ని మీ అవినీతినీ పార్లమెంట్ లో ఎండ గడుతున్నారని అనర్హత వేటు వేశారు అని ప్రజల కు అర్ధం అవుతుంది రాహుల్ గాంధీ ఎప్పుడూ సత్యం, ధర్మం, వైపు ఉంటారని దేశం కోసం తండ్రిని, నానమ్మను, పోగొట్టుకున్న రాహుల్ గాంధీ నీచపు రాజకీయాలతో ఎన్ని కుట్రలు చేసిన భయపడే వ్యక్తి కాదని మా నాయకుడికి భారతదేశ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అండదండలు ఎప్పటికి ఉంటాయని మీ నీచపు రాజకీయాలకు త్వరలో చమర గీతం పాడుతారని తెలిసే ఇలాంటి కుయుక్తులకు పాల్పడుతున్నారని అర్థమవుతుంది మీ తప్పును తెలుసుకొని అనర్హత వేటు ను తొలగించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మహిళా కార్మిక శాఖ అధ్యక్షురాలు వరలక్ష్మి, ఓబీసీ జిల్లా కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు, ఓబిసి మండల అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కొమరం రామ్మూర్తి,మండల ఉపాధ్యక్షులు కలబోయినా మాధవరావు,మైనార్టీ మండల నాయకులుషేక్ లతీఫ్,మజిత్, లాలు, యువజన నాయకులు మల్లేష్,భరత్, సందీప్, నాగరాజు, గుండాల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నిత్యావసర సరుకుల వితరణ



**మధిర, మార్చి 25(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు పి రామచంద్రరావు సారథ్యంలో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి 12 వేల రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులను తెలంగాణ రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు చేతులమీదుగా అందజేసి అనాధ ఆశ్రమంలో అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఏవి రమణారావు , పెద్దలు ఇరుకుల్ల లక్ష్మీనరసింహారావు , పద్మావతి ,బాబ్ల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి రామచంద్రరావుకి , సభ్యులకు ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్ కె కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 25 (మనం న్యూస్) :** కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద ప్రజాస్వామ్యాన్ని కూని చేసిన నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది .అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగులు అర్జున్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు గారి సూచన మేరకు ఈ కార్యక్రమం చేయడం జరిగింది .అని అన్నారు. 4 సంవత్సరాల క్రితం కర్ణాటక ఎన్నికల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ ఈ దేశంలో ఉన్న అనేకమంది కార్పొరేట్ శక్తులు విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని భారతదేశానికి తీసుకువచ్చి ప్రతి ఒక్క జీరో అకౌంట్ లో 15 లక్షల రూపాయలు వేస్తానన్న నరేంద్ర మోడీ ఎందుకు వేయలేదు అని ప్రశ్నిస్తూ నిరోవ్ మోడీ,లలిత్ మోడీ, మోహన్ చోకిస్, విజయ్ మాల్యా లాంటి కార్పొరేట్ శక్తులు ఈ భారతదేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ బ్యాంకులో సంబంధించిన లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడుతుంటే చూస్తూ కూర్చున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన రాహుల్ గాంధీ మీద కోర్టులకు తప్పులు సమాచార అందించి మిస్టర్ క్లీన్ అయిన రాహుల్ గాంధీనీ దోషిగా తెల్చి ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం చాలా శోచనీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్, టిపిసిసి సభ్యులు జేబి శౌరీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, చుంచుపల్లి మండల అధ్యక్షులు పేగడ బిక్షపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి నరసింహారావు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, మహమ్మద్ ఉస్మాన్ ఆలీ, బట్టు వెంకట్, బట్టు పవన్,కాంగ్రెస్స్ పార్టీ నాయకులు సంగు యాలాద్రి, దుర్గారావు,కొమరయ్య, ఏలూరి రాందాస్, ఎలక పెల్లి లక్ష్మయ్య,శంకర్, హరి సింగ్, గాండ్ల సురేష్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి తల్లాడ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు సన్మానం



**తల్లాడ, మార్చి 25 (మనం న్యూస్):** జిల్లాలో ఉత్తమ సర్పంచిగా ఎంపికైన కుర్నవల్లి గ్రామ పంచాయతీ అయిలూరి లక్ష్మి, సెక్రటరీ వెంకటేష్ తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి ఈవో ఉమాను శనివారం ఖమ్మంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ వి పి గౌతమ్ శాలువాలతో సన్మానించారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో వారికి ఉత్తమ అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా మంత్రితో పాటు ఎమ్మెల్యే సండ్ర వారికి ప్రశంసా పత్రంతో పాటు శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, నాయకులు దుగ్గిదేవర వెంకట లాల్, ధూపాటి భద్రరాజు, గరిడేపల్లి వెంకటేశ్వరరావు, ఐలూరి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేసిన,సేవించినా చర్యలు

### – యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదు



**పాల్వంచ టౌన్, మార్చి 25 (మనం న్యూస్) :** శనివారం పాల్వంచ పట్టణ ఎస్ఐ కే నరేష్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కావద్దు అని సమాజంలో ముఖ్యంగా యువకులు చేడు వ్యసనాలకు బానిస కావొద్దని పాల్వంచ పోలీసులు హెచ్చరిస్తున్నారని అన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని అవగాహన కలిపిస్తున్నా కూడా యువత తప్పు ద్రోవ పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.చిన్న వయసునుండే గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు.మీ పై తల్లిదండ్రులు పెట్టుకొన్న ఆశలను వమ్ముచేయొద్దని మత్తు పదార్థాలకు బానిసలైతే మీపై ఆధారపడిన కుటుంబాలు వీధిన పడతాయని హెచ్చరించారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై శ్రద్ధ వహించాలని అన్నారు. గంజాయి పై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారని.ఎవరైనా గంజాయి తాగినా లేక అమ్మకాలు చేసిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి సేవించినట్టు అనుమానిస్తే ఈ క్రింది నంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.సమాచరం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ఈ సందర్భంగా తెలిపారు.ఎస్ఐ నరేష్ : 8712682050,ఎస్ఐ ప్రవీణ్ :8712682052,పోలీస్ స్టేషన్: 8712682051

## గోదావరి జలాలు ఆదివాసీ గుడాలకు చేరేది ఎప్పుడు

### – పర్యావరణ అనుమతులు లేని సీతారామ సాగర్ బ్యారేజీ నిర్మాణ పనులను నిలుపుదల చేయాలి

### – ఆదివాసి సేన జిల్లా కోకన్వీనర్ వజ్జా జ్యోతి బస్



**మణుగూరు, మార్చి 25 (మనం న్యూస్) :** ఏజెన్సీ ప్రాంతంలో గల వనరులను , నది , జలాలనూ ఆదివాసుల , ఏజెన్సీ ప్రాంత వినియోగం, అభివృద్ధి కొరకు వినియోగించకుండా, గత 75 సంవత్సరాలుగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలో గల వనరులునూ దోచుకోవడం తో పాటు, స్థానిక ఆదివాసీల అభిప్రాయాలను సరైన విధంగా పరిగణలోకి తీసుకోకుండా , బాధితుల నిర్వాసితుల యొక్క గోడు ఏ మాత్రం పట్టించు కోకుండా అశ్వాపురం , దుమ్ముగూడెం మండలాలలో సీతమ్మ సాగర్ బ్యారేజ్ పనులను రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తున్నారని, ఈ యొక్క నిర్మాణ పనులకు కనీసం పర్యావరణ అనుమతులు పొందాల్సి ఉన్నప్పటికీ అనుమతులు పొందకుండా, కేవలం ప్రాజెక్టుకు సంబంధించిన డి పి ఆర్ ను కేంద్రం , కమిషన్ లకు సమర్పించి, ఆ యొక్క సమర్పించిన నివేదిక ఆధారంగా జలవనరుల కమిషన్, కేంద్రం అనుమతులు ఇచ్చిన తర్వాత పనులు ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ , అవేమీ పట్టించు కోకుండా.. అనుమతులు వస్తాయన్న భ్రమలో సీతమ్మ సాగర్ బ్యారేజ్ పనులను ప్రభుత్వం చేపడుతుందని ఆదివాసీ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో కన్వీనర్ వజ్జా జ్యోతి బస్ అన్నారు. వారు మాట్లాడుతూ ఇప్పటివరకు చేసిన, చేస్తున్న పనులకు కేంద్ర పర్యావరణ శాఖ, జల వనరుల కమిషన్ ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదని వారు అన్నారు. ఈ యొక్క ప్రాజెక్ట్ పనులు.. రాష్ట్ర పునర్విభజన చట్టం కి, షెడ్యూల్ ప్రాంత చట్టాలకు, గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులకు విరుద్ధంగా జరుగుతున్నాయని అన్నారు. గోదావరి జలాల పైన నిర్మిస్తున్నటువంటి ఈ బ్యారేజ్ కి ప్రత్యేకంగా అనుమతులు పొందాల్సిన అవసరం ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వాన్ని మరియు కమిషన్లనూ తప్పుదోవ పట్టిస్తూ , రాష్ట్ర ప్రభుత్వం పనులనూ వారి యొక్క గుత్తే దారుల లబ్ధికోసం, అక్రమ సంపాదన కోసం చేస్తుందని అన్నారు. ఈ విషయంలో అధికారులు సైతం కనీసం పట్టించుకోక పోవడం, షెడ్యూల్ ప్రాంత దోపిడీలో అధికారుల – పాలకుల మధ్య గల దొంగ స్నేహం అర్థం అవుతోందని అన్నారు, ఇప్పటిదాకా జరిగిన పనుల పైన, నాణ్యత మరియు అనుమతులు విషయంలో ప్రత్యేక విచారణ జరపాలని, అంతేకాకుండా పర్యావరణ అనుమతులు లేకుండా చేపడుతున్నట్టు వంటి పనులనూ తక్షణమే నిలుపుదల చేయాలని ,ఇట్టి విషయంలో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ నూ ఆశ్రయించడం జరిగిందని ఆయన తెలిపారు. గోదావరి జలాలు ఏజెన్సీ ప్రాంతం నూ సస్యశ్యామలం చేసే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వాలు వ్యవహరించాలని లేనియెడల వారు చేస్తున్న చర్యల వలన రానున్న కాలంలో గుక్కెడు నీళ్ళ కోసం కొట్లాడుకునే పరిస్థితి కి రాబోతుందని అన్నారు, షెడ్యూల్ ప్రాంతంలో నిర్మాణం చేస్తున్న విషయంలో గిరిజన సలహా మండలిలో కనీసం చర్చ చేయకపోవడం, మెరుగైన, గిరిజనులకు అనుకూలమైన పరిహారం పొందటానికి ఎట్లాంటి చర్యలు కానీ కనీసం ఆలోచన కూడా చేయకపోవడం దారుణం అని, ఆదివాసులు తెలంగాణ రాష్ట్రం లో లేరా.. లేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఆదివాసులను బలి పశువు నూ చేస్తూ ప్రణాళికలు చేస్తున్నాయా.. అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సోడే రవి, ముత్తయ్య, నాగరాజు, నాగేశ్వరరావు, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

## ఐఎన్‌టీఎస్‌ఓ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన తెలంగాణ శ్రీచైతన్య విద్యార్థులు









**ఖమ్మం, మార్చి 25 (మనం న్యూస్) :** నేడు ప్రకటించిన ఐఎన్‌టీఎస్‌ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్) జాతీయ పరీక్ష పైనల్ ఫలితాలలో తెలంగాణ శ్రీచైతన్య పాఠశాలలకు చెందిన 10,052 మంది విద్యార్థులు సత్తాచాటి తమ ప్రతిభను నిరూపించుకున్నారు. వీరిలో 3వ తరగతి చదువుతున్న పి.కృతి శ్రీ, 5వ తరగతి చదువుతున్న గర్నపల్లి చక్రిక, 6వ తరగతి చదువుతున్న పోల్లూరి గణేష్, 7వ తరగతి చదువుతున్న నల్ల శ్రీతమ్ రెడ్డి, 8వ తరగతి చదువుతున్న ముత్యాల ఆఖిలేష్ లు గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌ట్యాప్ లను దక్కించుకున్నారు, వీరితో పాటు 26మంది విద్యార్థులు మొదటి బహుమతిగా ట్యాబ్‌లను మరియు గోల్డ్ మెడల్స్, 43 మంది ద్వితీయ బహుమతి మరియు గోల్డ్ మెడల్స్, 60 మంది విద్యార్థులు తృతీయ బహుమతి మరియు గోల్డ్ మెడల్స్ సోంతం చేసుకున్నారు. కన్సోలేషన్ బహుమతి విభాగంలో 2,175 మంది విద్యార్థులు, స్పెషల్ బహుమతి విభాగంలో 130మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. దాదాపు 6వేల మంది విద్యార్థులు గోల్డ్‌మెడల్ మరియు మెరిట్ సర్టిఫికేట్ సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అభినందిస్తూ తమ పాఠశాలల్లో పోటీ పరీక్షలలో గెలుపొందే విధంగా కార్యాచరణ రూపొందించడం, దానిని అనుసరిస్తూ పాఠ్యాంశాలు బోధించడం వలననే ఇటువంటి అద్భుత ఫలితాలు సాధించగలిగామన్నారు. డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో అనుసరిస్తున్న పాఠ్య ప్రణాళిక ద్వారానే ఇటువంటి ఫలితాలు రావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డీ.జి.యం.లు, ఆర్.ఐ. లు, పిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, డీన్స్, అకాడమిక్ ఇన్‌చార్జ్ లు మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ పై అనర్హత వేటు ముమ్మాటికి రాజకీయ కక్ష సాధింపే..

## – పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్



**పాల్వంచ టౌన్, మార్చి 25 (మనం న్యూస్) :** రాహుల్ గాంధీ పై పార్లమెంటు నుంచి బహిష్కరణ వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ తీవ్రంగా ఖండించారు ఈ సంధర్భంగా ఆయన శనివారం పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నందు వజ్ర హోటల్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటి రోజు, ఇది మోడీ దూరాహాంకారనికి, నియంతృత్వానికి పరాకాష్ట గా మోడీ పాలన ఎమర్జెన్సీని మించిపోయింది.దగాకోరుల కోసం ప్రతిపక్ష నేతలపై అనర్హత వేటువేసి మోడీ పతనానికి కొనితెచ్చు కుంటున్నారని అన్నారు భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం,బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం పెరికిపంద చర్యని స్వాతంత్రం తెచ్చిన కుటుంబంలోని రాహుల్ గాంధీకే రెండు ఏళ్ల శిక్ష విధిస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని రాజ్యాంగబద్ధ సంస్థలను దురుపయోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటును సైతం తమ హేయమైన చర్యలకోసం మోదీ ప్రభుత్వం వినియోగించుకోవడం అవమానకరం అని ప్రతిపక్ష నాయకులను వేధించడం పరిపాటిగా మారిపోయిందని అన్నారు.బీజేపీ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతున్న రాహుల్ గాంధీ పై అనేక తప్పుడు కేసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఎలాంటి కేసులకైనా కాంగ్రెస్ పార్టీ బెదరదని,రాహుల్ గాంధీనాయకత్వంలో దేశంలో మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు,నాయకులు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కాపా శ్రీను,సోషల్ మీడియా కోఆర్డినేటర్ షఫీ, పట్టణ మండల యూత్ నాయకులు హెచ్ మధు,భూక్య గిరి ప్రసాద్,జిల్లా నాయకులు గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 5 న రైతు కార్మిక ఛలో ఢిల్లీ

## – ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం, మార్చి 25 (మనం న్యూస్) :** వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని, దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంట్ నుంచి ఉపసంహరించుకోవడం మొదలగు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏప్రియల్ 5 న ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఛలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బొంతు రాంబాబు, పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక సంఘర్ష్ మహా ప్రదర్శన ఏప్రియల్ 5 న ఢిల్లీలో పది లక్షల మంది రైతులు. కార్మికులతో నిర్వహించటం జరుగుతుందని, ఛలో ఢిల్లీ కార్యక్రమం రైతులు జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల నిధి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వడగళ్ల వానలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు పది వేలు రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. గుజరాత్ రాష్ట్రంలో కేంద్ర పంటల బీమా పథకం ఫసల్ భీమా ఎందుకు అమలు చేయడం లేదు ఫసల్ భీమా పథకం రైతులకు కాకుండా కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు లాభాలు కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, చింతనిప్పు చలపతిరావు, ఎస్కే మీరా, దుగ్గి కృష్ణ, శీలం పకీరమ్మ, శీలం సత్యనారాయణరెడ్డి, చెరకుమల్లి కుటుంబరావు, ఐనాల రామలింగేశ్వరరావు, మాదాల వెంకటేశ్వరరావు, తన్నీరు కృష్ణార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు



**సత్తుపల్లి టౌన్, మార్చి 25 ( మనం న్యూస్ ):** రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని అక్రమంగా రద్దు చేసి అనర్హత వేటు వెయటాన్ని నిరసిస్తూ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ పిలుపు మేరకు ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను సత్తుపల్లి బోస్ బొమ్మ సెంటర్ లో శనివారం ఉదయం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రావి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాహుల్ హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్ర పేరుతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరుకు మొత్తం నాలగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజాదరణ పొందితే తట్టుకోలేక కక్ష్య పూరితంగా నరేంద్రమోడి ప్రభుత్వం రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసిందని అన్నారు. కింది కోర్టు శిక్షవిధించంగనే అప్పీలు వెళ్ళి న్యాయం పొందే అవకాశం ఉన్నా పార్లమెంటు సెక్రెటరీ వెంటనే రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం పై అనర్హత వేటు వేయటం దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అని నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాహుల్ పై వేసిన అనర్హత వేటును ఎత్తివేయకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,సత్తుపల్లి మాజీ ఎంపిటీసి ఐ.కృష్ణ,సత్తుపల్లి మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఫజల్ రహ్మాన్ బాబ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంభంపాటి కాంతారావు, సత్తుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా సహ కన్వినర్ ఎండి సమద్,జాతీయ బిసి సంఘం ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి డాక్టర్ రాజ బోయిన ప్రసాదరావు, సత్తుపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు మోరుబోయిన ప్రసాద్ యాదవ్,ముద్దు కృష్ణా రెడ్డి,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కోటమైసమ్మ బ్రహ్మోత్సవాలు

## – అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**కారేపల్లి రూరల్, మార్చి 25 (మనం న్యూస్) ;** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న పవిత్ర బ్రహ్మోత్సవాలు శనివారం జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిశాయి. చివరి రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రాతఃకాల మంటప పూజలు, ప్రాతఃకాల హోమములు, సూక్త హోమములు, మూర్తి హోమము, జయాధిహోమము, మహాపూర్ణాహుతి, పవిత్రోద్వాసనము, పవిత్రారోపణము, అనబ్బధకలక మార్జనములు, ఆశీర్వచనములు, ఆచార్య సత్కారములు, స్వస్తి మొదలగు కార్యక్రమాలను నిర్వహించారు. పూర్ణాహుతితో బ్రహ్మోత్సవాల కార్యక్రమం పూర్తి చేశారు. పూజా కార్యక్రమాలు పర్సా పట్టాభి రామారావు– విజయలక్ష్మి పుణ్య దంపతులు, పాండురంగారావు– ఉదయశ్రీ, అరవపల్లి రాధాకృష్ణ –విజయలక్ష్మి, తాటిపల్లి సుబ్బారావు– కల్పన, ఎలుగురి మధు– జయశ్రీ, గద్దె సురేష్– శ్రీలత, వ్యామసాని జనార్ధన్ –లక్ష్మి, పుల్లూరు రజనీకాంత్ –ఉమా పుణ్య దంపతుల చేతులు మీదుగా ఆలయ పూజారి కొత్తలంక కైలాస శర్మ, ఎలమంచిలి రాధాకృష్ణ బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూడ్ జ్యోతి, సర్పంచ్ బానోతు బన్సిలాల్, ఆలయ సిబ్బంది మొడు మోహన్, పర్సా సాయి, గణితి నారాయణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కిరణ జాగిర్ మర్చంట్ ఆధ్వర్యంలో అన్నదానం



**కారేపల్లి రూరల్, మార్చి 25 (మనం న్యూస్) :** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి గ్రామంలో కొలువైన కోట మైసమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గత మూడు రోజుల నుంచి అమ్మవారి పవిత్ర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు శనివారం పూర్ణహవితితో బ్రహ్మోత్సవాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఇల్లందు కిరాణా జాగిర్ మర్చంట్ అసోసియేషన్ బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు హాజరై ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కిరాణా జాగిర్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. అన్నదాన కార్యక్రమం కిషోర్ ఖండేల్వాల్, శ్యాముసుందర్ గోయల్, తాటిపల్లి సుబ్బారావు, జగన్నాథం, వినోద్ లావోటి, రితెష గోయల్ సభ్యుల సహాయ సహకారాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల వల్ల మనిషికి ఎంతో ఆరోగ్యం

## – జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత



**దమ్మపేట, మార్చి 25 (మనం న్యూస్) :** మండలంలోని పట్వారి గూడెం గ్రామంలో రైతు వేదిక నందు పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు చిరుధాన్యాల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మిల్లెట్ మాల్స్ తో చేసిన వివిధ రకాల పదార్థాలను ప్రదర్శించడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు పండ్లు పాలు గుడ్లతో పాటు చిరుధాన్యాలు ఆహారంలో చేర్చుకొనడం ద్వారా చాలా ఆరోగ్యంగా జీవిస్తారని ఆమె తెలియజేశారు అలాగే అంగన్వాడి సేవలను మరింత మెరుగుపరచాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచనలు చేయడం జరిగింది తదనంతరం స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీ జ్యోతి ఎంపీపీ సోయం ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు ఉప సర్పంచ్ రెడ్డి మల్ల నాగయ్య దొడ్డకుల రాజేశ్వరరావు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# కంచర్ల చిట్టమ్మ దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, మార్చి 25 (మనం న్యూస్):** సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామానికి చెందిన కంచర్ల నాగయ్య మాతృమూర్తి కంచర్ల చిట్టమ్మ దశదిన కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. చిట్టిమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# గల్లాతో నాకు ప్రాణహాని

- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కట్టెల అక్రమ రవాణాపై దర్యాప్తు జరపాలి
- బాధితుడు గాడి కొయ్య హనుమంతరావు




**ఖమ్మం, మార్చి 25 (మనం బ్యూరో) :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ వల్ల తనకు ప్రాణహాని ఉందని జిల్లాలోని వైరా మండలం పాలడుగు గ్రామనివాసి గాడికోయ హనుమంతరావు ఆరోపించారు .శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో హనుమంతరావు మాట్లాడారు . గత పది సంవత్సరాల నుండి తనకు గల్లాతో పరిచయం ఉందని , తాను గల్లా కు వరుసకు సోదరుడు అయినటువంటి రవి దగ్గర డ్రైవర్గా పనిచేశానని వెల్లడించారు . కొన్ని వ్యక్తిగత కారణవల్ల తనపై గల్లా కక్ష కట్టారని విమర్శించారు .ఆనాటి నుండి తననీ గల్లా వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని , ఆయన కారణంగా తాను ఒకసారి ఆత్మహత్య ప్రయత్నం చేశానని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల క్రితం బండి లక్ష్మణ్ అనే కట్టెల వ్యాపారి బోనకల్ , మధిర పరిధిలో వ్యాపారం నిర్వహిస్తుంటాడని , నాలుగు రోజుల క్రితం సీతానగరంలో అక్రమంగా నరికి రవాణా సిద్ధమైన టేకు మొద్దులను లారీలతో రవాణా చేస్తుండగా తాను అడ్డుకొని , ఫారెస్ట్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం చేరవేయడంతో వారు టేకు మోద్దుల రవాణాకు సిద్ధమైన లారీని స్వాధీనం చేసుకొని , నిఘా పెట్టారని వెల్లడించారు . ఈ కారణంగా ఆ రాత్రి తనను లక్ష్మణ్ మనుషులు కర్రలతో దాడి చేయడానికి వెంబడించగా, తన స్నేహితుల కారణంగా తప్పించుకున్న నని తెలిపారు . భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మరియు కట్టెల వ్యాపారి లక్ష్మణులు అక్రమంగా బినామీ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు . గల్లా తో పాటు లక్ష్మణు ల కారణంగా తనకే కాకుండా తన స్నేహితులను కూడా టార్గెట్ చేశారని , అక్రమంగా కేసులు నమో చేయడంతో పాటు బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురి చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు . ఇప్పుడే కాక భవిష్యత్తులో సైతం తనకు గల్లా సత్యనారాయణ తో ప్రాణహాని ఉందని వెంటనే నిందితులైన గల్లా సత్యనారాయణ , లక్ష్మణులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు . తనకేదైనా అయితే దానికిగల్లా సత్యనారాయణ మాత్రమేనని స్పష్టం చేశారు . ఫారెస్ట్ అధికారులు అక్రమ రవాణా టేకు మోద్దుల కేసు విషయంలో కేసును నీరు గాడ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు . ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయ పై దృష్టి సారించి తనకు న్యాయం చేయాలని బాధితుడు హనుమంతరావు విజ్ఞప్తి చేశారు . ఈ విలేకరుల సమావేశంలో నాగరాజు , జానీ పాష తదితరులు పాల్గొన్నారు .

# జన చైతన్య యాత్రకు జనం నీరాజనం

- టిఆర్ఎస్ శ్రేణుల సంఘీభావం
- జిల్లా సరిహద్దు పైనంపల్లిలో ఘన వీడ్కోలు



**నేలకొండపల్లి, మార్చి 25 (మనం న్యూస్) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్ విధానాలను ఎండగట్టేందుకు జాతీయ పార్టీ పిలుపుమేరకు సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సారధ్యంలో కొనసాగుతున్న జన చైతన్య యాత్రలకు శనివారం నేలకొండపల్లి మండలంలో జనం నీరాజనం పలికారు. తొలుత గువ్వల గూడెంలో ప్రవేశించిన యాత్ర బృందానికి సిపిఎం, బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అక్కడినుండి ఉదయం 11 గంటలకు నేలకొండపల్లి చేరుకున్న బస్సు యాత్ర బృందానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రత్యేకించి మహిళలు కోలాటాలు డప్పు వాయిద్యాలతో అపూర్వ స్వాగతం చెప్పారు. తమ్మినేని వీరభద్రంతోపాటు యాత్ర బృందానికి మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి వీర తిలకం దిద్ది పూలమాలతో స్వాగతించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి పాత బస్టాండ్ నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి డౌన్ సెంటర్ మీదుగా ప్రభుత్వ పాఠశాల రోడ్డు, సిపిఎం కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ వద్దకు చేరుకున్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు, పిల్లలు వృద్ధులు అనే తేడా లేకుండా వేలాదిమంది జనం యాత్రను తిలకించేందుకు ఆసక్తి కనపరిచారు. సుమారు గంటకు పైగా జరిగిన బహిరంగ సభలో ఎర్రటి ఎండలో పార్టీ నేతల ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించారు. పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో టిఆర్ఎస్ నేత ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావుతో పాటు ఆ పార్టీ శ్రేణులు రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల్ల వెంకటేశ్వరరావు, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, మండల నాయకత్వం సంపూర్ణ సంఘీభావం తెలియజేశారు. మండలంలోని అనేక గ్రామాల నుండి సిపిఎం క్యాడర్ తో పాటు టిఆర్ఎస్ పార్టీకి చెందిన శ్రేణులు కలిసి రావడం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రానున్న రోజులలో రెండు పార్టీల మధ్య సఖ్యత ఐక్యత పెరిగేందుకు, బలపడేందుకు జనచైతన్య యాత్రలు నాంది పలికాయి. గత మూడు రోజులుగా జిల్లాలో ఉత్సాహ పూరిత వాతా వరణంలో వేలాదిమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేణుల సారధ్యంలో కొనసాగిన జన చైతన్య యాత్ర బృందానికి జిల్లా సరిహద్దు గ్రామం పైనంపల్లి వద్ద మండల నాయకత్వం వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, సుబ్బారావు, మాదినేని రమేష్, బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, పొన్నగంటి సంగయ్య, కొమ్ము శ్రీను మండల నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, సిరికొండ ఉమామహేశ్వరి, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, బండి రామమూర్తి, మందడపు మురళీకృష్ణ, రాసాల నవీన్, ఎరదేశి నరసింహారావు, గుగులోతు వీరు నాయక్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌కు ఆయిల్‌పామ్ డైరీ అందజేసిన జెడ్పీటీసీ పైడి



**దమ్మపేట, మార్చి 25 (మనం న్యూస్) :** కొత్తగూడెం లో నూతన కలెక్టరేట్లో ఆయిల్ పామ్ డైరీ ని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి దమ్మపేట జడ్పిటిసి శ్రీ పైడి వెంకటేశ్వరావు హార్టికల్చర్ జెడి మరియన్న శనివారం అందచేశారు. వారితో కలిసి తెలంగాణ ఆయిల్ ఫామ్ డైరెక్టర్ కొయ్యల అచ్యుత్ రావు దమ్మపేట ఎంపీపీ సోయం ప్రసాద్ నూతన డైరీ ని ఆవిష్కరించారు.

# పాల్వంచ ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసిన డా.గడల



**పాల్వంచ టౌన్, మార్చ్ 25 (మనం న్యూస్) :** శనివారం పాల్వంచ లోని బొల్లోరిగూడెం ప్రభుత్వ పాఠశాలలో 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యంతో కూడిన ఉత్తమమైన ఫలితాలు సాధించాలని తెలిపారు.విద్యార్థులు అన్నిటికంటే ముఖ్యంగా ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు.తోటి జీవుల పట్ల కరుణ కల్గి ఉండాలి అన్నారు.డా.జీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. గడల శ్రీనివాసరావు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8,9, 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్నులు అందజేశారు.ప్రతి ఒక్క విద్యార్థి అంకితభావంతో తమ లక్ష్యాలను నిర్దేశించుకొని,సాధించాలని పేర్కొన్నారు.అదేవిధంగా తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంతటి స్థాయికి చేరానని విద్యార్థులందరు అదే విధంగా కృషి చేయాలని ఆకాంక్ష వెలిబుచ్చారు.భగవంతుడు మనకిచ్చిన తెలివితేటలు తోటి వారిని ఇబ్బంది పెట్టకుండా అన్ని జాతులనూ ప్రేమించడం నేర్చుకోవాలని సూచించారు.



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులుగా చిల్లపల్లి మాధవరావు

**సత్తుపల్లి టౌన్, మార్చి 25 (మనం న్యూస్):** శనివారం సత్తుపల్లి జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు అధ్యక్షతన₹ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. దానిలో భాగంగానే సత్తుపల్లి పట్టణానికి చెందిన చిల్లపల్లి మాధవరావుని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని శ్రీనివాస్ అందజేశారు చిల్లపల్లి మాధవ గౌడ సంఘ నాయకులుగా ప్రస్తుతం లారీ డ్రైవర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఉన్నారని, గత ఐదు సంవత్సరాలుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం లో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తున్నారని శ్రీనివాస్ తెలిపారు అనంతరం సత్తుపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శిగా రాయల కోటేశ్వరరావు ఖమ్మం జిల్లా కార్యదర్శిగా గుడిదా రామకృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా వీరివాడ నాగభూషణం, సత్తుపల్లి మండల కార్యదర్శిగా పరాంకుశం భాస్కరరావు లకు నియామక పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తిన్నవల్లి రంగారావు, ఉపాధ్యక్షులు పల్లె రామకృష్ణ, నియోజకవర్గ గౌరవ సలహాదారులు మార్బుల్ రామకృష్ణ,వెంకటేశ్వరరావు, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెజవాడ సాయి శేషు,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు,నంగునూరి వసంత్ కుమార్,బీసీ యూత్ సత్తుపల్లి ప్రధానకార్యదర్శి వంగా సుభాష్ గౌడ్,బీసీ యూత్ పెనుబల్లి మండల అధ్యక్షులు బజ్జూరి గోపి,బీసీ యూత్ సత్తుపల్లి ఉపాధ్యక్షులు చెక్కిలాల వంశీ తదితరులు పాల్గొన్నారు

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి ఒక వరం : వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 (మనం ప్రతినిధి) :** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి ఒక వరం లాంటిదని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 36 వార్డులలో సుమారు 79 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేసారు.శనివారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొత్తగూడెం మున్సిపాలిటీ 36 వార్డ్ లకు సంబంధించి 79 మంది లబ్ధిదారులకు సుమారు 79, 0, 9164 లక్షల రూపాయల చెక్కులను స్వయంగా తన చేతుల మీదుగా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కెసిఆర్ పేదింటి ఆడపడుచులకు పెద్దన్న అని, పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి ఒక వరం అని వనమా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దామోదర్ యాదవ్, తహసిల్దార్ శర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిపిఎం సీనియర్ నాయకులు శీలం లింగారెడ్డి మృతికి సంతాపం

**మధిర, మార్చి 25 (మనం న్యూస్):** మండల పరిధిలోనిజాలిమూడి గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ శీలం లింగారెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. కామ్రేడ్ శీలం లింగారెడ్డి భౌతిక కాయని సందర్శించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. మల్లారం గ్రామ సర్పంచ్ మండవ ఉపేంద్ర, సిపిఎం నాయకులు మద్దాల ప్రభాకర్, షేక్ ఉద్దండు సాహెబ్, శీలం వెంకట కృష్ణారెడ్డి, జీడిమెట్ల కృష్ణయ్య మరియు గ్రామ సిపిఎం నాయకులు ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిజాయితీ గలిగిన కార్యకర్తను కోల్పోయిందని. అనేక ప్రజా సమస్యలపై పోరాడి గ్రామంలో ఉత్తమ కమ్యూనిస్టుగా నిలిచిన నాయకుడ్ని కోల్పోవడం చాలా దురదృష్టకరమని అన్నారు.



# కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ లో చేరిక

**మధిర టౌన్, మార్చ్ 25 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ 17 వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు బిఆర్ఎస్‌లో చేరారు. టివిఎం స్కూల్ నందు ఏర్పాటు చేసిన సభలో మంత్రి అజయ్ కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వార్డ్ కౌన్సిలర్‌కు కండువా కప్పి మంత్రి పార్టీ లోకి ఆహ్వానించారు.



# ఏప్రిల్ 5 చలో ఢిల్లీ ర్యాలీ

**మణుగూరు, మార్చి 25 (మనం న్యూస్) :** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానా లను ప్రతిఘటించేందుకు ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కిసాన్ మజ్దూర్ సంఘర్ష ర్యాలీ జయప్రదం చేయాలని సిఐటియు సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు శనివారం స్థానిక శ్రామిక భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సిఐటియు ఆధ్వర్యంలో టీవీ ఎం వి ప్రసాద్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోర్టులను విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలన్నారు అసంఘటితరంగా కార్మికులకు కనీస వేతన 26,000 మరియు పెన్షన్ 10000 అందరికీ చెల్లించాలన్నారు ధరల పెరుగుదలను అరికట్టాలని అన్నారు అట్టడుగు వర్గాలపై అణచివేతను అరికట్టాలని సామాజిక న్యాయం కాపాడాలని అన్నారు అందరికీ సార్వత్రిక నాణ్యమైన ఆరోగ్యం విద్యను అందించాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఉపతల నరసింహారావు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బెల్లం రాజు తోట పద్మ కౌంటర్ గౌరీ వై నాగలక్ష్మి నాగేశ్వరరావు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



# మూడోసారి కూడా కేసీఆర్ నే సీఎం

**– ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**
**– కార్యకర్తలు సైనికుల్లా ఎన్నికల రంగంలో పోరాడాలి**
**– వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్**
**బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పిలుపు**



**కొత్తగూడెం/జూలూరుపాడు, మార్చి 25 (మనం ప్రతినిధి) :** మూడోసారి కూడా కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని , ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదనిలోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం జూలూరుపాడు మండలం వెంగన్నపాలెంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకుల , కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నామనాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు కార్యకర్తలంతా సంసిద్ధులై ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ సత్తా చూపించాలనిపిలుపునిచ్చారు. తమ మధ్య ఉన్న చిన్న చిన్న పొరపొచ్చాలను పక్కన బెట్టి సమైక్యంగా ముందుకు కదలి, పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ మండలం నుంచి గతానికి మించిన మెజార్టీ రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తే పార్టీకి బలగం ,బలం అన్నారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా పదవులు కార్యకర్తలు పెట్టిన బిక్షేనని అన్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి దేశంలో మరెక్కడా జరగలేదని పేర్కొన్నారు . పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన నిధులు, ప్రాజెక్టులు,అభివృద్ధి గురించి మాట్లాడటం చాతకాని వాళ్ళు ఇక్కడ వచ్చి, ఏదేదో పనికి మాలిన మాటలు చెప్తున్నారని, అటువంటి వారి పట్ల అప్ర మత్తంగా ఉండి, తరిమి కొట్టాలని అన్నారు. అదానీ అంశంపై పోరాటం చేస్తున్నా పట్టించుకుండా , మాట్లాడ నీయకుండా ఎంపీల గొంతు నొక్కుతున్నారని అన్నారు. అందులో భాగంగానే రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు నిర్ణయమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

**అలసత్వం వద్దు... పోరాటమే ముద్దు**
**– వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్**

వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సైనికుల్లా పార్టీ విజయానికి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు పండుగ వాతావరణం లో ఆత్మీయ సమ్మేళనాలు జరువు కుంటున్నామని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరింత అప్రమత్తతతో ఎన్నికలను తెలివిగా ఎదుర్కోవాలన్నారు. ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవద్దన్నారు. అలసత్వం వీడి, పార్టీ బలోపేతానికి శ్రమించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసికెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూ.5లక్షల 500 ల విలువైన 10 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు పొన్నెకంటి సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా టెలికం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఉప్పునూతల నాగేశ్వరరావు, ,ఎంపీపీ లావుడియా సోనీ , జడ్పీటీసీ భూక్యా కళావతి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నెకంటి సతీష్, పార్టీ సీనియర్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, గిరిబాబు వేల్పుల నరసింహారావు, చౌడం నరసింహారావు , పార్టీ మండల కార్యదర్శి నున్నా రంగారావు , రైతుబంధు మండల కన్వీనర్ ఎదళ్ళపల్లి వీరభద్రం , వైస్ ఎంపీపీ గాదె నిర్మల, సర్పంచులు గలిగే సావిత్రి ,వెంకట లక్ష్మి లక్ష్మి ,రోజా ,పద్మావతి,కైక ,పద్మ ,నర్సింహారావు, రాందాస్ నాయక్, కిషన్ లాల్, పెండ్యాల రాజశేఖర్ తదితరులు తో పాటు నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య ఈటెక్నో స్కూల్స్ నందు అబాకస్, స్టోరీ నరేషన్ కాంపిటేషన్

**ఖమ్మం, మార్చి 25 (మనం న్యూస్) :** ఖమ్మంలోని శ్రీ చైతన్య ఈటెక్నో స్కూల్స్ నందు జోనల్ లెవెల్ అబాకస్ మరియు స్టోరీనరేషన్ కాంపిటేషన్ లోటస్ బ్రాంచ్ నందు నిర్వహించడం జరిగింది. అందుకుగాను టెక్నో బ్రాంచ్, మామిళ్లగూడెం బ్రాంచ్, లోటస్ బ్రాంచ్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. ఆ. ఐ జయ ప్రకాష్ అబాకస్ పేపర్ ని ఇనోగ్రేషన్ చేశారు. తర్వాత పిల్లలకి కొన్ని మంచి మాటలు చెప్పి పరీక్షను ఎలా రాయాలి అని దానిని గురించి సూచించారు. అబాకస్ పేపర్లో 100 ప్రశ్నలకు సమాధానం ఆరు నిమిషాలు రాయవలసిన టైమ్ ని కేటాయించారు. రాసిన తర్వాత పరీక్షలో ఉత్తీర్ణతటువంటి విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ని బహుకరించారు. అలాగే స్టోరీ నేరేషన్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ని అందజేశారు అలాగే కొన్ని సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు పిల్లలను అలరించాయి. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ ఐ జయప్రకాష్, టెక్నో ప్రిన్సిపాల్ మురళీమోహన్, మామిళ్ళగూడెం ప్రిన్సిపాల్ నీరజ, లోటస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి,అకాడమిక్ కోఆర్డినేటర్ నాగేందర్, ప్రైమరీ ఇన్చార్జిస్ రమ దేవి,ఝాన్సీ, స్వాతి విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాన్స్ జెండర్ లకు ధ్రువీకరణ పత్రాలు ఐడి కార్డులు అందజేసిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 (మనం ప్రతినిధి)** :ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు విద్య ఉపాధి అవకాశాలు పొందుటకు ట్రాన్స్ జెండర్స్ కు ధ్రువీకరణ పత్రాలు, ఐడి కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రొటక్షన్ ఆఫ్ రైట్స్ యాక్టు 2020 ప్రకారం ట్రాన్స్‌జెండర్. డీఓఎస్ఐఈ. జీఓవీ. ఇన్ ఆన్లైన్ లో దరఖాస్తులు చేసిన ట్రాన్స్ జెండర్లుకు దృవీకరణ పత్రాలు, ఐడి కార్డులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఏ సంక్షేమ కార్యక్రమానికైనా ఈ దృవీకరణ పత్రాలు ఉపయోగపడతాయని, జాగ్రత్తగా భద్ర పరుచుకోవాలని చెప్పారు. ఇంకనూ ఎవరైనా ట్రాన్స్ జెండర్లు నమోదు చేయక పోతే తప్పక పోర్టల్ నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జెయం స్వర్ణలత లెనీనా, వరప్రసాద్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీలకు అర్హత సాధించుటలో అందరి సేవలు అభినందనీయం

## – జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
## – భద్రాద్రి జిల్లాలో 27 కేటగిరిలలో 17 గ్రామ పంచాయతీల ఎంపిక




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 (మనం ప్రతినిధి) :** జాతీయ పంచాయతీలకు అర్హత సాధించుటలో ప్రజా ప్రతినిధులు, పంచాయతీరాజ్ సిబ్బంది సేవలు అభినందనీయని , చేసిన కృషికి , పడిన కష్టానికి దక్కిన గౌరవమని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో 27 కేటగిరిలలో జాతీయస్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీలకు అర్హత సాధించిన 17 గ్రామ పంచాయతీల సర్పంచులకు , కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషి వల్లే 10 మండలాల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలు 27 అంశాలలో జాతీయ స్థాయి పంచాయతీలకు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు . అర్హత సాధనతో అవార్డుల రేస్లో నిలిచి రోల్ మోడల్గా నిలిపారని చెప్పారు . లక్ష్యాలను ఎప్పటికీ ఇదేవిధంగా కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు . ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మూలస్థంభాలు పంచాయతీరాజ్ సిబ్బంది అని కొనియాడారు . ఈ బృహత్ కార్యక్రమంలో మొదటి అడుగు వేశామని , సుస్థిర అభివృద్ధి , మౌలిక సదుపాయాలు కల్పనలో మీకు మేరే సాటి అని హర్షం వ్యక్తం చేశారు . ఈ అవార్డులకు మూల కారకులు మీరే నని చెప్పారు . మూరుమూల ప్రాంతాలున్న మన జిల్లాలో ఎన్నో అడ్డంకులు , సమస్యలున్నాయని మొక్కవోని కృషితో వాటన్నింటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారని చెప్పారు . ఈ అవార్డులు సాధనకు అర్హత సాధించామంటే అందుకు మీ యొక్క కష్టం , కృషి ఎంతో ఉందో తనకు తెలుసునని చెప్పారు . అన్నింటిని ఎదుర్కొని నేడు ఆదర్శ పంచాయతీలుగా , మండలాలుగా నిలిపారని చెప్పారు . గ్రామ పంచాయతీ సమస్యలను ఎప్పటికపుడు ప్రజా ప్రతినిధులు , కార్యదర్శులు , మండల , జిల్లా అధికారులు సమీక్షించుకుంటూ సమన్వయంతో ముందుకు పోతున్నారని చెప్పారు . మూడు సంవత్సరాల క్రింత ఎన్నో సమస్యలు గ్రామ పంచాతీలలో ఉన్నాయని , నేడు అన్ని గ్రామ పంచాయతీలు డంపింగ్ యార్డులు , నర్సరీలు , పల్లె , బృహత్ పకృతి వనాలు , తెలంగాణాకు క్రీడా ప్రాంగణాలు , ట్రాక్టర్లు , ట్యాంకర్లు , వైకుంఠదామాలను ఏర్పాటు చేసుకుని అభివృద్ధికి నాంది పలుకుతున్నాయని చెప్పారు . గ్రామాలు పచ్చదనం , పరిశుబ్రతతో పరిడవిల్లుతున్నాయని చాలా సంతోషమని చెప్పారు . కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో అద్భుతంగా , సైనికుల వలే ధైర్యంతో పని చేసి పంచాయతీ ప్రజల ప్రాణాలను కాపాడారని అభినందించారు . ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమైన విజయవంతం కావడానికి ప్రజా ప్రతినిధులు , యంత్రాంగపు సమిష్టి కృషేనని చెప్పారు . విద్యా , వైద్యం సామాజిక సూచికలని చెప్పారు . పల్లె ప్రగతి అంటే ఆల్రౌండ్ అభివృద్ధి అని చాటి చెప్పారని , ప్రగతి ఆగిపోకుండా నిరంతరం కొనసాగించాలని ఆయన సూచించారు . ప్రజా ప్రతినిధులు , అధికార యంత్రాంగం ఉత్సాహం , అంకితభావంతో పని చేస్తున్నారని చాలా సంతోషమని చెప్పారు . ఈ ఒరవడిని అభివృద్ధిని ఇలాగే కొనసాగించి ఆదర్శంగా నిలిచి మన జిల్లాకు మరిన్ని అవార్డులు తెచ్చిపెట్టాలని చెప్పారు . స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీ మన జిల్లా జాతీయస్థాయిలో అవార్డు సాధించిందని , ఆ అవార్డు మన జిల్లా ప్రజలందరిదని చెప్పారు . అన్ని రంగాలలో సమస్యలు ఉంటాయని , వాటన్నింటిని అధిగమిస్తూ పరిష్కరించుకుంటూ ముందుకు పోతేనే గొప్ప పంచాయతీలుగా , ప్రగతి సాధించిన పంచాయతీలుగా ఆదర్శంగా తయారు చేయగలమని ఆయన స్పష్టం చేశారు . ప్రగతిని ఇలాగే కొనసాగించి ప్రజల మన్ననలు పొందాలని చెప్పారు . అనంతరం ఆయా గ్రామాల సర్పంచులను , కార్యదర్శులను శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు . ఈ సన్మాన కార్యక్రమంలో జడ్పి సిఈఓ విద్యాలత , డిఆర్డిఓ మధుసూదన్ రాజు , డిపిఓ రమాకాంత్ , డిప్యూటి సిఈఓ నాగలక్ష్మి , జాతీయ పంచాయతీకి అర్హత సాధించిన మండలాల జడ్పిటిసిలు , యంపిపిలు , సర్పంచులు , యంపిడిఓలు , యంపిఓలు , కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు .

## పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి
### –ఎస్ఐ శంకర్ రావు



**కొణిజర్ల, మార్చి 25 (మనం న్యూస్ ):** తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం వేసవి కాలం ఎండలు దృష్ట్యా మర్చి 15నుండి ఒంటిపూట బడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో పిల్లల సంరక్షణ విషయమై స్థానిక కొణిజర్ల ఎస్సై శంకర్ రావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు వంటిపూట బాడులు ముగించుకొని ఇంటికి వచ్చిన తరువాత మధ్యాహ్న సమయంలో చిన్నారులు తోటి స్నేహితులుతో కలిసి సరదాగా సరైన రక్షణ లేని బావులు వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉండడంతో పెను ప్రమాదాలు చోటుచేసుకున్న ఘటనలు గతంలో చవిచుడడంతో ఇటువంటి ప్రమాదాల నివారణకై తల్లిదండ్రులు ముందస్తుగా తమ చిన్నారులను చైతన్య పరచాల్సిన అవసరం ఉందని ఇందుకుగాను పిల్లలు స్కూల్ నుంచి వచ్చిన తర్వాత ఎటు వెళ్తున్నారని సమీపంలో ఏమైనా బావులు ఉన్నాయా, తోటి స్నేహితులతో కలిసి ఎటువైపు వెళుతున్నారు అనే అంశాలను విధిగా తల్లిదండ్రులు గుర్తించాని. దీంతోపాటుగా మైనర్ బాలురులకు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు ఇవ్వరాదని అలా వాహనాలతో మైనర్ పిల్లలు పోలీస్ వారికి పట్టుబడినచో దానికి కారణమైన వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు తల్లిదండ్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, వెహికల్ డాక్యుమంట్స్ తప్పక కలిగివుండాలి,హెల్మెట్ లేకుండా వాహనము నడపరాధు, మరియు నంబర్ ప్లేట్ లేకుండా వాహనము బయట తిరిగిన వాహనము సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులు తమ పిల్లలు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకొని వారి మంచి భవిష్యత్తుకు మంచి బాటలు వేసి తీర్చిదిద్దాలని కోరినారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోజన ప్లేట్లు పంపిణి

**వైరా టౌన్, మార్చి 25 (మనం న్యూస్ ) :**వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాంతినగర్ లో ఉన్న ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ నందు 22 మంది పిల్లలకు భోజన ప్లేట్లను చింతోజు రాకేష్ మౌనిక దంపతులు అందించారు. అనంతరం జిల్లా వైస్ డిస్టిక్ గవర్నర్ 2 (ఎలెక్ట్) నంబూరి మధుసూదనరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు జిల్లా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్స్ బుక్స్ ,యునిఫామ్ లు, టైలు,బూట్లు పాఠశాలకు కావలిసిన మౌలిక సదుపాయాలు సమకూర్చామని తెలిపారు. పాఠశాల లకు టి.వి.లుకూడా అందించామని చిన్నారులు వున్న అంగనవాడి కేంద్రాలలో కూడా వంట సామాగ్రిని, కుర్చీలు పిల్లల కావలసిన సదుపాయాలు క్లబ్ ఆధ్వర్యంలో అందించామని మధు తెలిపారు. కార్యక్రమం లొలయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులు కోదండ రామాలయం చైర్మెన్ మిట్టపల్లి సత్యం బాబు, కన్యధారి హనుమాయమ్మ, స్కూల్ హెడ్మాస్టర్ శ్రీదేవి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న సర్ఫేస్ జనరల్ మజ్దూర్ వేకెన్సీలను భర్తీ చేయాలి



**మణుగూరు, మార్చి 25 (మనం న్యూస్) :** మణుగూరు ఏరియాలో ఖాళీగా ఉన్న సర్ఫేస్ జనరల్ మజ్దూర్ వేకెన్సీలను భర్తీ చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మణుగూరు జిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి జిఎం దుర్గం రామచందర్ కి మెమోరాండం. ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో దాదాపు 200 లకు పైగా జనరల్ మజ్దూర్లు ఏరియాలో మైన్లు మరియు డిపార్ట్మెంట్లలో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారని.వారందరికీ సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2021 సంవత్సరంలోని సర్ఫేస్ జనరల్ మజ్దూర్ వేకెన్సీలను మేనేజ్మెంట్ ఈ మధ్యనే భర్తీ చేసిందని కానీ 2021 నుండి నేటి వరకు ఉన్న వేకెన్సీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.ఏరియాలో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్ లు ఖాళీల స్థానంలోనే డిప్యూటేషన్ పై పని చేస్తున్నారని కావున ఎక్కడ పనిచేస్తున్న వారిని అక్కడే సర్ఫేస్ జనరల్ మజ్దూర్ గా పోస్టింగ్ ఇవ్వాలని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఆఫీస్ బేవర్స్ ఆవుల నాగరాజు, పిట్ సెక్రటరీలు జి గంగాధర్ రావు, కోడి రెక్కల శ్రీనివాసరావు, గుంపెన శ్రీనివాసరావు, ఆంథోని రవి కుమార్, గొప్ప సుధాకర్, ఆదే ర్ల సురేందర్, లింగమూర్తి,మన్నెం యోహాన్, షకీల్ అహ్మద్, బొక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం



**వైరా టౌన్, మార్చి 25 (మనం న్యూస్) :** చి ం ం .దా న్యా ల ం తీసుకోవడం వల్ల మెరుగైన ఆరోగ్యం ఉంటుందని, పూర్వం ప్రజల చిరుధాన్యాల ఆహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితం గడిపారని మండల ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి నంబూరు కనకదుర్గ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవం లో భాగంగా కిషోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు ఈనాటి యుక్త వయసు బాలికలు రేపటి తల్లులు కావున అందరూ తమ ఆహారంలో చిరుధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని వాటి వలన మంచి ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. చిరుధాన్యాలతో తయారుచేసిన వంటల ప్రదర్శన చేసి వాటి గురించి బాలికలకు వివరించారు. అనంతరం బాలికలకు చిరుధాన్యాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేసి, బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఏఎన్ఎం జ్యోతి బాలికలకు రక్త పరీక్షలు చేసి రక్తం తక్కువగా ఉన్నవారికి పోషకాలు ఆహారం తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ధనమ్మ,అంగన్వాడి సూపర్వైజర్ పి.మాలతి, పాఠశాల హెచ్ఎం, అంగన్వాడి టీచర్లు పొడపాటి అనిత, జ్యోతి అన్నపూర్ణ,రాధ,సుజాత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడ్–చిరుధాన్యాల ఉపయోగాలు



**మధిర, మార్చి 25 (మనం న్యూస్):** మధిర అంగన్వాడి 15వ సెంటర్ నందు యుక్తవయస్సు లో ఉన్న బాలికలు మరియు యువజన సమూహాలకు వారి ఆరోగ్యంలో చిరు. దాన్యాల ఉపయోగించడం వల్ల కలిగే అవగాహన కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి కుమారి, విజయ్ కుమారి అంగన్వాడీ టీచర్లు బి నిర్మల ,బి రాణి జి ఝాన్సీ, సిహెచ్ వెంకట కుమారి, ఆశా ప్రశాంతి, పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో అన్నదానం

**మధిర, మార్చి 25(మనం న్యూస్):** శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంగం మధిర లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అన్న గోవిందం కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదానం దాతలు కీర్తిశేషులు గొాడేల లక్ష్మి కుమారి , గొాడేల సూర్యప్రకాశరావు, కీర్తిశేషులు రాయపాటి అప్పారావు, ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ,కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, కేతేపల్లి కోటేశ్వరరావు తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయడం గొప్ప వరం

## – జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

## – కానిస్టేబుల్,ఎస్సై ఉద్యోగార్థుల ఉచిత శిక్షణా తరగతులు ముగింపు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి విడుదల చేసిన నోటిఫికేషన్ ఆధారంగా జిల్లాలో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల కొరకు పోలీస్ శాఖ తరపున కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఎ ఫంక్షన్ హాలు నందు ఉచితంగా శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని, గత రెండు నెలలుగా శ్రీ మేధ స్టడీ సర్కిల్ అధ్యాపక బృందంతో అభ్యర్థులకు ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డా.వినీత్.జి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయడం గొప్ప వరం అని అన్నారు.అన్ని దశలను దాటుకొని మెయిన్స్ ఎగ్జామ్ వరకు అర్హత పొందిన ప్రతి ఒక్కరూ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. ఎస్సై,కానిస్టేబుల్ ప్రిలిమ్స్ మరియు శారీరక ధారుఢ్య పరీక్షలు ముగిశాక ఎక్కడా లేనివిధంగా మెయిన్స్ ఎగ్జామ్ కొరకు ప్రప్రథమంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అభ్యర్థుల కొరకు ఉచిత శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్కరూ కూడా ఉద్యోగం సాధించి జిల్లా పోలీస్ శాఖలో పనిచేయడానికి వస్తే చాలా సంతోషంగా ఉంటుందని తెలియజేసారు.అనంతరం ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న 100 మంది అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందించారు.ఉచిత శిక్షణా తరగతులను అందించడానికి ముందుకు వచ్చిన శ్రీ మేధ స్టడీ సర్కిల్ చైర్మన్ శివ ప్రసాద్ కి ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం ఈ ఉచిత శిక్షణ తరగతుల నిర్వహణలో అభ్యర్థులకు అన్ని రకాల వసతి సౌకర్యాలను ఏర్పాటుచేసిన ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, ఆర్ఐ నాగేశ్వరరావులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, శ్రీ మేధ శివ ప్రసాద్,ఆర్ఐలు కామరాజు,సుధాకర్,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కూసుమంచిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

## – ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం



**కూసుమంచి, మార్చి 25 (మనం న్యూస్) :** రాహుల్ గాంధీ అనర్హత నిర్ణయాన్ని నిరసిస్తూ.. ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి మండల పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ హాఫీజుద్దిన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎండీ హాఫీజుద్దిన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై అనర్హత ప్రకటించిన మార్చి 24న చీకటి రోజని అన్నారు. అతిపెద్ద ఈ ప్రజాస్వామ్య దేశంలో జాతీయ పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన వ్యక్తిపై కుట్రలు తగదని, మేమంతా ఆయన వెంటే ఉంటామని చెప్పారు. అవసరమైతే పదవులకు రాజీనామాకైనా సిద్ధంగా ఉన్నామని, దేశం కోసం ఆయన తండ్రి, నాయనమ్మ ప్రాణాలు విడిచారని, దేశం ఒక్క తాటిపై ఉండాలని నిరంతరం ఆలోచించే వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు.భారత్ జోడో యాత్ర పేరుతో కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండాలని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ దాకా పాదయాత్ర చేశారు. 3,500 కిలోమీటర్లు నడిచారని, మైనస్ డిగ్రీల చలిలో కూడా టీషర్ట్ పైనే జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ అని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో ఎప్పుడో అన్న ఒక మాట పట్టుకుని కుట్రలు చేయడం కరెక్ట్ కాదని అన్నారు. కోర్టు తీర్పు వచ్చాక.. బెయిల్ ఇచ్చి 30 రోజుల సమయం ఇచ్చింది. కానీ, 24గంటలు గడవకముందే అనర్హత వేటు ప్రకటించడం దుర్మార్గం. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే ప్రజా మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శరత్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి రమేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి బెల్లి శ్రీశైలం, చెన్ను వెంకట రమణ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకం మైసయ్య, బొల్లికొండ శ్రీనివాస్, బొంగా నాయక్, మాదవ్ రెడ్డి, బెల్లంకొండ కిరణ్, గోళ్ళపుడి వీరన్న,ఎస్ కె. మీరా, లచ్చునాయక్, వడ్డియా కుమార్, భూపాల్ రెడ్డి, బానోతు రమేష్, సైదా నాయక్, వీరాస్వామి,దామళ్ళ కోటి, జగన్ తదితరులు హాజరైయ్యారు.

# డిఎంఅండ్ హెచ్ఓ టిబి నియంత్రణాధికారిని అభినందించిన కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 (మనం ప్రతినిధి) :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జె.వి.ఎల్ శిరీష జిల్లా అదనపు క్షయ నివారణాధికారి డాక్టర్ జి.శ్రీనివాసరావులు ప్రోగ్రాం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ దురిశెట్టి అనుదీప్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార యంత్రాంగం సిబ్బంది కృషి వలన క్షయ వ్యాధి సంభవ రేటును 2015 తో పోలిస్తే ప్రతి లక్ష జనాభా కు 40 శాతం గణనీయంగా తగ్గించినందుకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వెండి పథకము లభించింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది 20% మరియు ఈ సంవత్సరం 20 శాతం మొత్తం 40 శాతం క్షయ వ్యాధిగ్రస్తుల కేసులను తగ్గించినందుకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని మరియు టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి శ్రీనివాసరావుతో పాటు మరియు అభినందించారు. ఈసారి అందరి సమిష్టి కృషితో బంగారు పతకాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జె.వీ.ఎల్.శిరీష టిబి.ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. జి. శ్రీనివాసరావు గారు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సుకృత గారు,స్టేట్ కన్సల్టెంట్ (హెల్త్ వెల్నెస్ సెంటర్స్ ) జె.వి శ్రీనివాసరావు గారు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చైతన్య, ఇమ్మానుయేల్ ,డిపిఓ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులపై కందాళ వ్యాఖ్యలు సరికాదు..

## –సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు



**ఖమ్మం, మార్చి 25 (మనం న్యూస్) :** శనివారం నాడు చర్చి పాస్టర్లతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాలేరు శాసన సభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యలు సరికాదని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ఆక్షేపించారు. జనచైతన్యయాత్ర పేరుతో కమ్యూనిస్టులు జిల్లాలో తిరుగుతూ పాలేరు సీటు అడుగుతామంటున్నారని చెబుతూ, కమ్యూనిస్టులకు ప్రజలు ఓట్లు వేసే రోజులు పోయాయని కందాళ హేళనగా మాట్లాడటం సరికాదన్నారు. పాలేరులో తానే పోటీ చేస్తానని, వార్ వన్ సైడ్ అని కందాళ ప్రకటించారు. కానీ ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టులు ఎటు ఉంటే అటే విజయాలు వచ్చాయని నున్నా గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక జరిగిన రెండు ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టులతో కలిసి పనిచేసిన వారే గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టుల మద్ధతుతోనే కందాళ ఉపేందర్ రెడ్డి గెలిచిన విషయాన్ని మర్చిపోకూడదన్నారు. కందాళ చేసిన ఇటువంటి వ్యాఖ్యలు బిజెపికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు, బిఆర్ఎస్ కలిసి చేసే పోరాటానికి ఆటంకమవుతాయని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి మతతత్వ, కార్పొరేటు అనుకూల విధానాలను ఎండగడుతూ ఖమ్మం జిల్లాలో 5 రోజులు సాగిన సిపిఎం జనచైతన్య యాత్రకు విశేష స్పందన లభించిందని, 13 కేంద్రాల్లో బహిరంగ సభలకు వేలాదిగా ప్రజలు హాజరైనారని, సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున సంఘీబావం తెలపగా ప్రజలు గ్రామ గ్రామాన ఘనంగా స్వాగతించారన్నారు. పాలేరులో స్వయంగా కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారని, యాత్రకు మంచి స్పందన వచ్చిందన్నారు. పొత్తుల గురించి మీడియాలో, ప్రజల్లో జరుగుతున్న చర్చలకు సమాధానంగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ, కెసిఆర్ ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టులతో కలిసి పని చేస్తామన్నాడని, ఎన్నికలు వచ్చినపుడు ఏ సీటు ఎవరికి అనేది నిర్ణయించుకోవచ్చని, మాకు బలం ఉన్న చోట సీట్లు అడుగుతామని, పాలేరు కూడా అడిగే అవకాశముందన్నారు. సీటు ఎవరికి వచ్చినా కలిసి ఐక్యంగా గెలిపించుకుందామని, ఒకవేళ బిఆర్ఎస్ కి వస్తే తానే గ్రామ గ్రామాన తిరిగి ప్రచారం చేసి గెలిపిస్తానేని తమ్మినేని చెప్పిన విషయాన్ని నున్నా గుర్తుచేశారు.

# సర్పంచ్‌లు, కార్యదర్శులకు ప్రశంసా పత్రాలు అందజేసిన కలెక్టర్



**దమ్మపేట, మార్చి 25 (మనం న్యూస్) :** నేషనల్ పంచాయతీ అవారడ్స్ 2021 22 సంవత్సరానికి గాను ఈరోజు ఐడీఓసీ నందు జిల్లాస్థాయిలో 27 విభాగాలలో, దమ్మపేట మండలం లోని మూడు గ్రామ పంచాయతీలు 06 విభాగాలలో ఎంపిక కాబడినందున, జిల్లా కలెక్టర్ ,భద్రాద్రి కొత్తగూడెం వారు పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు, జాతీయ ప్రశంసా పత్రాలను, షీల్ లను అందించడం జరిగింది. నియోజకవర్గస్థాయిలో 07 థీమ్స్ ఎంపిక కాగా అందులో ఆరు దమ్మపేట మండలం నుండి ఎంపిక కాబడినందున,జిల్లా కలెక్టర్ మండల ప్రజా ప్రతినిధులను అధికారులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ,ఎంపీపీ సోయం ప్రసాద్ ,,ఎంపీడీవో డి చంద్రశేఖర్ ,ఎంపీ ఓ పసుపులేటి కృష్ణ సర్పంచులు ఆళ్ళ ప్రభావతి ,పాశం సుగుణ , దార నరసింహారావు నాయకులు ఆళ్ల జంగం, కొయ్యల అచ్యుత రావు ,పాశం ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు అందజేత



**సత్తుపల్లి, మార్చి 25 (మనం న్యూస్) :** యువసేవ సమితి ఆధ్వర్యంలో శనివారం సత్తుపల్లి ప్రభుత్వ గరల్స్ పాఠశాల విద్యార్థులకు గ్రాండ్ మౌలాలి సహకారంతో పరీక్ష ప్యాడ్స్ అందజేశారు, ఈ సందర్భంగా యువ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 1500 రూపాయల విలువగల ప్యాడ్స్ అందజేశారు, సందర్భంగా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ,. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీలకు సహాయం చేసిన గ్రాండ్ ఫర్నిచర్ మౌలాలి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రాండ్ మౌలాలి మాట్లాడుతూ, విద్యార్థులు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తీసుకుని రావాలని భవిష్యత్తులో మీకు సహాయం గా ఉంటానని ఆయన తెలిపారు, మమ్మలను ఆదర్శంగా తీసుకుని పలువురు సేవా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ఉపాధ్యక్షులు దుగ్గిరాల నరేష్ ,కుమార్ నాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, ఈదుల ప్రిన్స్, సాయికుమార్ ,పాల్గొన్నారు...

# శ్రీరామ నవమి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**భద్రాచలం,మార్చి 25 (మనం న్యూస్ ) :** శ్రీరామనవమి, మహాపట్టాభిషే మహోత్సవాలు నిర్వహణ ఏర్పాట్లపై ఈ నెల 28వ తేదీన మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. శనివారం నవమి,మహా పట్టాభిషేకం మహోత్సవ ఏర్పాట్లును మిథిలా స్టేడియంలో అన్ని శాఖల అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సెక్టార్లు ను పరిశీలించారు.వివిఐపిలు,వీఐపీలు జ్యుడిషరీ, భక్తుల సౌకర్యార్థం స్టేడియాన్ని 26 సెక్టార్లుగా విభజించి అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సెక్టార్లు లో భక్తులకు ఇబ్బందులు రాకుండా పర్యవేక్షణకు ప్రతి సెక్టారుకు జిల్లా అధికారిని ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు చెప్పారు.భక్తులు వేడుకలు వీక్షించడానికి వీలుగా అన్ని సెక్టార్లలో ఎల్ఈడి టీవీలు ఏర్పాటు చేయాలని చెప్పారు.ప్రతి సెక్టార్లో మంచినీరు, మజ్జిగ సరఫరా చేయు విధంగా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తులు సెక్టార్ లోకి వచ్చినప్పటి నుండి సెక్టార్ నుండి క్షేమంగా బయటకు వెళ్లే వరకు ప్రత్యేక అధికారులదే బాధ్యతని ఆయన సూచించారు. భక్తుల సౌకర్ర్యార్థము సెక్టార్లలో ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. సేవల కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలను కూడా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. సెక్టార్ అధికారులు ఉదయం 5 గంటలకే సెక్టార్లకు చేరుకోవాలని ఆయన తెలిపారు. కల్యాణం తదుపరి సెక్టార్ నుండి భక్తులు క్రమ పద్ధతిలో వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతి భక్తునికి తలంబ్రాలు అనేఉంచాలనే ఉద్దేశ్యంతో 70 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక ప్రసాదాలు కౌంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి సెక్టార్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చేసేందుకు అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అత్యవసర వైద్య సేవలకు అంబులెన్సు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భద్రాచలం విచ్చేయు భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓను ఆదేశించారు. మరుగుదొడ్లు, స్నానాలు చేయు గదుల సమాచారం భక్తులు తెలుసుకోవడానికి వీలుగా సైన్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు సలహాలు సూచనల కొరకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08743- 232444 నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. హోటలళ్లలో ఆహార పదార్థాలకు ధరలు నిర్ణయించి బోర్డులు ఏర్పాటు చేపించాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని చెప్పారు. భక్తులు వాహనాలు పార్కింగ్ స్థలాలు తెలుసుకోవడానికి వీలుగా సైన్ బోరడ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎస్పి పరితోష్ పంకజ్, డిపిఓ రమాకాంత్ ఉద్యాన అధికారి మరియన్న, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

### – పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

**నేలకొండపల్లి, మార్చి 25 (మనం న్యూస్) :** మండల తహసిల్దార్ కార్యాలయంలో శనివారం పదిమంది లబ్ధిదారులకు జీవో నెంబర్ 58, 59 క్రింద మంజూరైన ఇళ్లపట్టాలను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం పార్టీ మండల క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు 1,860,500 ల విలువైన 56 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, రైతులు తమ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధారా ప్రసాద్, ఎంపీడీవో కె జమలారెడ్డి, వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సి డి సి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, నాయకులు కోటి సైదారెడ్డి, నంబూరి సత్యనారాయణ, మరికంటి రేణుబాబు, వజ్జా శ్రీనివాసరావు, భూక్య సుధాకర్, వంగవీటి నాగేశ్వరరావు, గొలుసు రవి, కనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్, సమీకృత మార్కెట్ ప్రారంభం

### ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**మధిర టౌన్, మార్చ్ 25(మనం న్యూస్):** మధిర పట్టణంలో రూ.12.28 కోట్లతో చేపట్టిన, చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభోత్సం, శంఖుస్థాపనలు చేశారు. అంబారుపేటలో రూ.5 కోట్ల 70 లక్షలతో ట్యాంక్ బండ్, వర్తక సంఘం భవనం వద్ద రూ.4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన సమీకృత వెజ్‌బూ నాన్‌బూవెజ్ మార్కెట్ను శనివారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్తో కలిసి మంత్రి ప్రారంభించారు. ముఖ్యమంత్రి హామీ అభివృద్ధి పనులకు గాను పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. రూ.2 కోట్ల 08 లక్షల ఎల్.ఆర్.ఎస్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు రోడ్ వైండింగ్ , సెంట్రల్ లైటింగ్, సి.సి రోడ్స్, డ్రైన్స్ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి ధీటుగా మధిర పట్టణాన్ని మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో తగు చర్యలు చేపట్టామన్నారు. మధిర పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్‌బూ నాన్వెజ్ మార్కెట్ను ఆధునాతనంగా నిర్మించడం జరిగిందన్నారు. సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లో వెజ్ స్టాల్స్, ఫ్రూట్ స్టాల్స్, నాన్-వెజ్ స్టాల్స్తో అన్ని సౌకర్యాలు ఒకే చోట ప్రజలకు కావలసినవి అందుబాటులో ఉండనున్నాయని మంత్రి తెలిపారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు అంబారు పేటలో ట్యాంక్బండ్, చిన్న పిల్లల ఆట పరికరములు, వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, ఓపెన్ జిమ్, స్టీల్ కంపౌండ్ను నేడు ప్రారంభించుకొని పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. పర్యాటక శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్పీడ్బోట్ను మంత్రి ప్రారంబించారు. పట్టణంలో తెలంగాణ తల్లి సెంటర్ వద్ద నూతనంగా నిర్మించనున్న నూతన మున్సిపల్ భవనం, అంబేద్కర్ భవనం (ఆడిటోరియం), డంపింగ్యార్డ్ పనులకు శంఖుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. రాయపట్టణం సెంటర్ వద్ద చేపట్టనున్న ప్రధాన రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులను, సి.సిరోడ్లు, డ్రైన్ల నిర్మాణలకు శంఖుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. పనులన్నింటి త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తెవడం జరుగుతుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, శాసనమండలి సభ్యులు తాతా మధు, రాష్ట్ర విత్తనాభివృద్ది సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డి.సి.ఎం.ఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, రైతుబందు జిల్లా కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు రంజిత్కుమార్, తహశీల్దారు రాజేష్, మున్సిపల్ కమీషనర్ రమాదేవి, టి.పి.ఓ రమేష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, స్థానిక ప్రజాప్రతినిధుల, అధికారులు, పాల్గొన్నారు.

## ఇల్లందులో మెనూ పాటించని పోస్ట్ మెట్రిక్ వసతి గృహం పరిశీలించిన ఏ టి డబ్ల్యూ ఓ



**ఇల్లందు, మార్చి 25 (మనం న్యూస్) :** ఇల్లందు విద్యార్థి సంఘ నాయకులు శనివారం ఇల్లందు ఏ టి డబ్ల్యూ ఓ రూపా దేవి సమక్షంలో పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో మెనూ సరిగా పాటించడం లేదని .పి డి యస్ యూ. విద్యార్థి సంఘం అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో శనివారం గిరిజన పోస్ట్ మెట్రిక్ వసతి గృహాన్ని ఇల్లెందు ఏటీడీఓ రూపా దేవి పరిశీలించేందుకు సందర్శించడం జరిగింది. అక్కడికి చేరుకున్న విద్యార్థి సంఘ నాయకులు పి డి యస్ యూ జిల్లా కోశాధికారి గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ గౌడ్ ,పి డి యస్ యూ. ఇల్లందు పట్టణ కార్యదర్శి ఎ.పార్థసారథి.లు మెనూ నియమ నిబంధనలు ప్రకారం పాటించే విధంగా చర్యలు చేపట్టాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావలసిన మెనూ ఇవ్వకపోవడంతో నాసిరక భోజనం తినలేక పోతున్నారని దీనితో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతూ పరీక్షల సమయంలో నీరసంగా నిరుత్సాహానికి గురవుతున్న పరిస్థితి ఉందని వారు వివరించారు. వసతి గృహం కు కూరగాయల టెండర్ దారులు కుల్లిన,ఎండలకు వాడిపోయిన కూరగాయలను పంపించి బిల్లులు బొక్కేస్తూ చేతులు దులుపుకుంటున్నారని వారు తెలిపారు.. పైన తెలిపిన వివరాలపై ఏ టి డబ్ల్యూ ఓ రూపా దేవిని వివరణ కోరగా పోస్ట్ బయోమెట్రిక్ వస్తే గృహం పరిశీలించి విద్యార్థి సంఘ నాయకులు తెలిపిన వివరాలను నమోదు చేసుకుని పరిసరాలను పరిశీలించి పూర్తి వివరాలను డిడి కి నివేదిక పంపించాము. పై అధికారుల పరిశీలించిన అనంతరము చర్యలు చేపడతారని వారు తెలిపారు.

## తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ నేత కూసన



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 25 ( మనం న్యూస్):** తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని బిఆర్ఎస్ నాయకుడు టిబిజికెఎస్ రీజినల్ సెక్రటరీ, బాబూక్యాంప్ ఎంపీటీసీ కూసన వీరభద్రం వారి కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అందరు సుఖ శాంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని మొక్కడం జరిగిందని అన్నారు.